# సహనానికి పరీక్ష

బి.జి.యస్.రావ్



స్నానం చేసి, చీరకట్టుకుని, సింగారించుకుని, ముత్యంలా వున్న పల్లవి భర్త కృష్ణమోహన్ కోసం ఎదురుచూస్తూ కూర్చుంది

మరో అరగంట గడిచేసరికి వచ్చాడు మోహన్ కారులోంచి దిగకుండానే గట్టిగా హారన్ మోగించాడు. వరండాలోంచి భర్తను చూసిన పల్లవి త్వరత్వరగా కారు దగ్గరకు వచ్చింది వెంటనే కారు తలుపు తీసి ప్రేమతో లోనికి పిలిచాడు కృష్ణమోహన్.

"మధ్యాహ్నం వడుం నొప్పన్నావు, పల్లూ! యిప్పుడు ఎలా వుంది?" భార్యపట్ల తనకున్న అనురాగాన్నంతా కళ్ళలో చూపిస్తూ అడిగాడు మోహన్

"ఇప్పుడు బాగానే ఉందండి అయినా మీ సమక్షంలో అన్ని రోగాలు ఇట్టే మాయమవుతాయి కాని శ్రీవారికి కంపెనీ వ్యవహారాలమీద వున్న శ్రద్ధ ఈ శ్రీమతిమీద ఉండదు, అదేమిటోకాని" చిరుకోపాన్ని ప్రదర్శించింది పల్లవి.

"అదేమిటి పల్లూ, అలా నిష్ఠూరంగా మాటాడుతావు? నాకుమటుకు నీదగ్గరే ఉండి, నీతో కబురాడుకోవాలని ఉండదా! కాని కంపెనీలో బాధ్యతకల ఉద్యోగం కాబట్టి తరచూ ఆఫీసునుంచి ఆలస్యంగా రావటం, ఆదివారాలు కూడా ఆఫీసుకు వెళ్ళాల్సిరావడం తప్పటంలేదు. కాని ఒక్కటి మటుకు నిజం"

'చాలు! చాలు! మీరింకేం చెప్పక్కర్లేదు. మనం అంటే నాకు చాలా ఇష్టం, మువ్వు లేకపోతే నేను బతకలేను నా కసలు జీవితంలో ఏమీ అక్కర్లేదు, నీ ప్రేమానురాగాలు తప్ప. ఇవేగా ముందు మీరు చెపబోయేవి"

"మై డియర్ పల్లూ! బిలీవ్ మీ, ఐ మీన్ వాటెవర్ ఐ సే"— పల్లవి వీపు మీద ప్రేమగా తడుతూ అన్నాడు కృష్ణమోహన్.

హోటల్ సరోవర్ దగ్గర దిగారు దంపతులు. అప్పటికే రాత్రి ఎనిమిదిగంటలు దాటింది అక్కడే భోజనం చేసి లిబర్టీలో సినిమా చూసేందుకు బయలుదేరారుకారులో. ముందుగానే టిక్కెట్లు రిజర్వ్ చేసుకున్నందువల్ల, సునాయాసంగానే హాల్లోకి వెళ్ళి కూర్చున్నారు. సినిమా చూస్తున్నంతసేపు కృష్ణమోహన్ ఒకటే అల్లరి. వారు సినిమా చూసింది చాలా తక్కువ. అయితే అది ఆమెకొక మధురానుభూతి.

* * *

"తలుపు, తలుపు" అంటూ కృష్ణమోహన్ గట్టిగా తలుపు బాదడంతో మెలకువ వచ్చింది పల్లవికి.

కలల ప్రపంచంలోంచి వాస్తవిక జగత్తులోనికి వచ్చిన ఆమెకు ఏడుపువచ్చినంత పనైంది. 'అబ్బా' ఎంత మంచి కల! ఈయన ఇంకొంచెం సేపు ఆగి వచ్చివుంటే ఎంత బాగుండేది? ఆ కల ఇంకొంచెం సేపు సాగేది. నిజ జీవితంలో తాను పొందలేని అనుభూతిని, ఆనందాన్ని కనీసం కలలోనైనా పొందగలిగి ఉండేదాన్ని కదా!" అని అనుకుంది పల్లవి.

"అవును! తనకీ, మోహన్‌కి వివాహమై ఇంచుమించు రెండేళ్ళు కావస్తున్నది. పెళ్ళైన కొత్తలో రెండు, మూడు నెలలు రోజుల్లా గడిచిపోయాయి తమది చక్కటి సంసారమనీ, తాము ఒక అనురాగ గోపురాన్ని నిర్మించుకున్నామని ఇద్దరూ మురిసిపోయారు.

# సహనానికి పరీక్ష

ప్రతి రోజూ సాయంకాలం సినిమాకో, షికారుకో వెళ్ళేవారు. ఇద్దరూ కలిసే భోజనం చేసేవారు. అతనికోసం ఆమె, ఆమె కోసం అతను తమ అలవాట్లను కొన్నింటిని మార్చుకున్నారు కూడాను.

కాని ఆ తర్వాత వెంకట్రామయ్యగారి వ్యాపారంలో బాగా నష్టం రావడం, ఫ్యాక్టరీలో లేబర్ ట్రబుల్ రావడం జరిగాయి. దాంతో వ్యాపారాన్ని అమ్మేసి, ఫ్యాక్టరీని మూసివేయవలసి వచ్చింది. అప్పుల వాళ్ళ బాధ పడలేక ఆస్తినంతా అమ్మేయ్యాల్సి వచ్చింది. లక్షాధికారి వెంకట్రామయ్య విధి వక్రించటంతో ఇంచుమించు బిక్షాధికారి అయ్యారు. ఆ షాక్ తట్టుకోలేక హార్ట్ ఎటాక్ వచ్చి స్వర్గస్థులయ్యారు. తండ్రి మరణం, ఆర్థిక దుస్థితి కృష్ణమోహన్‌ను బాగా కృంగదీశాయి

కష్టాలెప్పుడూ ఒంటరిగా రావంటారు. వింతో ఆరోగ్యంగా వుండే వెంకట్రామయ్యగారి పెద్దల్లుడు కారు ప్రమాదంలో మరణించడంతో, అత్తవారింట సౌభాగ్యానికి నోచుకోని గాయత్రి పుట్టింటికి చేరింది. భర్త మరణించిన దుఃఖం నుంచీ యింకా పూర్తిగా కోలుకోకుండానే అల్లుడు పోయి, కూతురు పుట్టింటికి చేరటం అనసూయమ్మ గారిని బాగా కృంగదీసింది

గాయత్రిది చాలా సంకుచిత స్వభావం. తాను సుఖంగా లేనప్పుడు, ఎదుటి వారు సుఖపడటం చూడలేదు. అంతా కోడలువచ్చిన వేళావిశేషం. అందుకే తండ్రికి వ్యాపారంలో నష్టాలు రావడం, ఆర్థికంగా బాగా చితికి పోవటం, తల్లికి తనకూ ఈ దుస్థితికలగటం అంటూ వాదించేది మొదట్లో కృష్ణమోహన్ ఇటువంటి వాదనలు లెక్కచేసేవాడు కాదు. కానీ అనుకోకుండా అతడు పనిచేసే కంపెనీ కూడా దివాలా తీయడం జరిగింది. అతని ఉద్యోగం పోయింది.

దాంతో గాయత్రి వాదనలకు మరింత బలం వచ్చింది. అనసూయమ్మగారికి, కృష్ణమోహన్‌కూ నిజంగా ఇదంతా పల్లవి వచ్చిన వేళావిశేషమేమో!అన్న అనుమానం ఏర్పడింది.


* * *

"ఏమిటి, ఎంతసేపు తలుపు తట్టాలి? వెంటనే తలుపు తీయాలని తెలియదా నీకు?" గర్జించాడు మోహన్.

"మెలకువ రాలేదండీ. మెలకువ రాగానే తలుపు తీశానుగదా." సాధ్యమైనంత మెల్లగా సమాధానం చెప్పినా, అతనికి కోపం వచ్చింది.

"ఛీ! ఎప్పుడూ మొద్దు నిద్రే. మొగుడనేవాడు వస్తాడు. తలుపు తట్టగానే తీయాలి అన్న ధ్యాస వుంటేగా నీకు. దరిద్రపు మొహమా" అంటూ ఆమె చెంప ఛెళ్ళుమనిపించాడు.

పక్కమీదకు ఒరిగి తలగడలో తలదూర్చి నిశ్శబ్దంగా ఏడుస్తూ, అలాగే నిద్రపోయింది పల్లవి.




తెల్లవారింది.

"ఏవమ్మో, మహారాణీ ఇంకా ఎంతసేపు నిద్ర. ఇక్కడ పనులన్నీ ఎవరు చేస్తారు?" అంటూ అరుపులు వినబడేసరికి ఉలిక్కిపడి లేచింది పల్లవి.

"కాఫీ" అన్న కృష్ణమోహన్ కేకతో, లేచి పరుగునవెళ్ళి డ్యూటీలో దిగింది. కాని ఆమె మెదడులో ఎన్నో ఆలోచనలు,మనస్సులో అంతులేని ఆవేదన

"ఏమిటి, ఎందుకిలా జరుగుతోంది? తనూ, తన భర్తా కలిసి నిర్మించుకున్న ఆ అనురాగగోపురం ఎలాకూలిపోయింది. ఆనాటి తన మోహన్‌కూ, ఈనాటి ఈ మోహన్‌కూ ఎంత తేడా?"

పల్లవి, కృష్ణమోహన్ ఒకే కాలేజీలో చదివేవారు. ఆమె కంటే అతను రెండేళ్ళు సీనియర్. కలవారింటి బిడ్డయిన మోహన్ రోజూ కాలేజీకి కారులోనే వచ్చేవాడు.నిండైన విగ్రహంతో, ఎప్పుడూ చెదరని చిరునవ్వుతో అందరినీ పలకరించేవాడు, నవ్వించేవాడు

ఒకరోజు కాలేజీ స్టూడెంట్స్ అంతా కలిసి పిక్‌నిక్ వెళ్ళారు ఆటపాటలలో చాలా సరదాగ, హాయిగా గడిపారు ఆ రోజునే పల్లవికి మోహన్‌తో పరిచయమయింది. ఎందుకోగాని, అతడిని చూడగానే ఆమెకు గుండె ఝల్లుమంది. ఆమెను చూడగానే అతనికళ్ళలో ఓ వింతైన ఆనందం. "లవ్ ఎట్ ఫస్ట్ సైట్" అంటే ఇదేనేమో!

నిజం చెప్పాలంటే కృష్ణమోహన్‌కు ఆమెతో పరిచయం పెరిగాక 'ఈమె తనదైతే బాగుంటుంది' అన్న ఆలోచన వచ్చింది. అతనికి పూర్వం ఎంతోమంది గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నప్పటికీ వారిలో లేని ప్రత్యేకత ఏదో అతనికి ఆమెలో కనిపించింది.

పల్లవి కూడా అంతకుముందు అతడిని కాలేజీలోఎన్నోసార్లు చూసింది.కానీ తనకంటే సీనియర్ అవటంవల్ల, మగవాళ్ళతోపరిచయం లేకపోవడంవల్ల అతన్ని గూర్చి పట్టించుకోలేదు. కాని పిక్‌నిక్‌లో కృష్ణమోహన్‌తో జరిగిన పరిచయం ప్రేమలోకి దింపింది. తరచూ సినిమాలకు, పిక్‌నిక్‌లకు వెళ్ళేవారు. ఒకనాడు హద్దులు మీరారు. ఫలితంగా పల్లవి గర్భవతి అయింది.

వెంటనే కృష్ణమోహన్ తల్లిదండ్రులతో తన పెళ్ళి విషయం మాట్లాడాడు తల్లికి అతను చెప్పింది ఎంత మాత్రం నచ్చలేదు.

పెండ్లిముందు, తర్వాత



RAI

రాయ్ మెడికల్ హాల్

ESTD 1950

74658





అజీర్ణము

ప్రపంచ ప్రఖ్యాతి గడించిన గోచరము
కడుపులో వంలేని సమయంలో,
కడుపు ఉబ్బు, పుల్లని తేప్పులు,
మరియు విరేచనము సరిగా
అవకుండుట మొదలైన వ్యాధులకు

విరేచనములకు

సీసాలో వచ్చే లభిస్తుంది



MOST HYGIENIC DELICIOUS

FOOD FOR ALL AGES

Micky®

MUNCH AND ENJOY



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు __________

విలాసము: __________

__________ PIN __________




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్ —


దిన
ఆంధ్రపత్రికలో
త్రి
కలో

* నారీ దృక్పథం
* డాక్టరు కబుర్లు
* గ్రంథ సమీక్షలు
* రామాయణం
* శ్రీకృష్ణ భాగవతం

చదవండి!

# సహనానికి పరీక్ష

"నాయనా, నీమీద మేమెన్నో ఆశలు పెట్టుకున్నాం. నువ్వో గొప్పింటి పిల్లని చేసుకుని, కట్నకానుకలు తేవాలని, ఆ పిల్ల మనింట్లో ధనలక్ష్మిలా కళకళలాడుతూ తిరగాలనీ ఎన్నో కలలు కన్నాను. నా ఆశ నిరాశచేస్తావా బాబూ?" అంది అనసూయమ్మ.

వెంకట్రామయ్యగారు కల్పించుకున్నారు. "వాడు ఆ అమ్మాయిని అంతగా ఇష్టపడుతున్నప్పుడు, మనం వద్దనకూడదు" అంటూ సర్ది చెప్పారు.

"అదికాదండీ. వీడేకదా మనకున్న కొడుకు. ఇంట్లో జరగబోయే మొదటి శుభకార్యమూ ఇదే. ముద్దూ – ముచ్చట్లు అన్నీ సమంగా జరగకపోతే ఎట్లా?"

"అవునా తమ్ముడూ, నీ పెళ్ళికి ఆడపడుచు లాంఛనాలు బాగా లాగుదామని నేవమకుంటుంటే, నీవు లవ్ మారేజ్ చేసుకోవటం ఏం బాగోలేదు" తల్లిని సపోర్టు చేసింది గాయత్రి.

"నీకు ఆ లాంఛనాలు వేసిస్తాన్లే. సరేనా. అమ్మా, అక్కయ్యా, అందరూ వినండి. నేను పల్లవిని పెళ్ళి చేసుకోవటం ఖాయం. ఇంక మీరేమీ అడ్డుచెప్పకండి. నాన్నగారి చలువవల్ల

మనం తిని, నలుగురికి పెట్టగల స్తోమత మనకుంది. అలాంటప్పుడు మళ్ళీ కట్నాలు కానుకలు ఎందుకు" అంటూ అనేవాడు కృష్ణమోహన్.

మరో వారం రోజుల్లోనే పల్లవిని రిజిస్టర్ మారేజి చేసుకుని ఇంటికి తీసుకు వచ్చాడు కృష్ణమోహన్.

వెంకట్రామయ్యగారు కొడుకునూ, కోడల్ని మనస్ఫూర్తిగా ఆహ్వానించి, ఆదరించి ఆశీర్వదించారు. తల్లి అనసూయమ్మకు కోపంగా వున్నా ఆశీర్వదించక తప్పలేదు.

కానీ రోజులు గడిచేకొద్దీ పల్లవి ప్రవర్తన; అణకువ ఆమె మనస్సును మర్చివేశాయి. కానీ ఎప్పుడైనా ఏదో వంకతో పుట్టింట్లో నెలల తరబడి ఉండిపోయే గాయత్రి మాత్రం చాలా ముభావంగా ఉండేది పల్లవితో.

వెంకట్రామయ్యగారి అనుమతితో నూతన దంపతులు ఉత్తర భారతంలో హనీమూన్ చేసుకుని, నెల రోజులపాటు శ్రీనగర్, ఢిల్లీ, ఆగ్రా, మధుర, లక్నో, జైపూర్ మొదలైన వన్నీ తిరిగి వచ్చారు. ఆ రోజులు క్షణాల్లాగా గడిచిపోయాయి వారికి.

"ఏమండీ! మన బుల్లి బాబు విలా వుంటాడంటారు. ఎందుకో వాడచ్చు మీలాగే ఉంటాడని నా కనిపిస్తోంది."

"నోనో. ఐవాంట్ బుల్లి పాప."

"వద్దు నాకు బాబే కావాలి" అని పల్లవి దెబ్బలాడేది. ఇద్దరూ హాయిగా నవ్వుకునేవారు.

హనీమూన్ నుంచీ తిరిగి రాగానే కృష్ణమోహన్ డ్యూటీలో జాయినైపోయాడు.

* * *

వంటింట్లో కుంపటితో సతమతమౌతున్న పల్లవికి బాబు ఏడుపు వినిపించింది.



గొప్ప అవకాశం: "యువరాజు" 8-6-81 వరకు రు. 15/- మాత్రమే!

యువరాజు

"యువరాజు" బవుండ్ ఎడిషన్ బుక్‌షాపులలో కొన్నవారు, పుస్తకంలోని కూపన్ నెంబర్ ఉదహరిస్తూ, తమ పూర్తి అడ్రస్ మాకు తెలియజేస్తే, ఒక ప్రత్యేక సదుపాయం పొందుతారు.

వెలువడింది — [illegible] ముద్రణ — ఆకర్షణీయమైన ముఖచిత్రంతో

చదరంగం



ఆరుద్ర

# చదరంగం
## (అంతర్జాతీయ విధానము)
## రచయిత : ఆరుద్ర

1. అంతర్జాతీయ విధానంలో ఆట నేర్చుకొనేవారికి సహితం ఉపయోగపడే పుస్తకం
2. ఆట ఎలా మొదలు పెట్టాలి. పావులు ఎలా నడపాలి. ఆటలో గజ. తురగ బలాలు ఎత్తుగడలు ఎలా ఉండాలి.
3. నియమ నిబంధనలు. వివిధ వ్యూహాల రచన. నిర్వహణ. తుదిమెరుగులు ప్రపంచ విఖ్యాత ఆటగాండ్ర ఆటలు-పద్ధతులు

"యువ చదరంగ క్రీడాకారులు తమ ఆటను శాస్త్రీయంగా, తార్కికంగా అభివృద్ధి చేసుకోడానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుంది."

**జి.యస్.దీక్షిత్** (కస్తూరి కప్ విజేత-ప్రథమ జాతీయ చదరంగ ఛాంపియన్)

"అంతర్జాతీయ చతురంగ విధానాన్ని పరిచయం చేసే ఉత్తమ గ్రంథం, చతురంగ విజ్ఞాన కోశానికి సంగ్రహరూపం"

**దర్భా వెంకయ్య** (ఆనాటి జాతీయ చదరంగ చాంపియన్)

ఉచితం: ఈ పుస్తకంతోపాటు చదరంగ పటము.

రు.15/- లు [illegible] పంపినవారికి [illegible]


న్యూస్టూడెంట్స్ బుక్‌సెంటర్

ఏలూరురోడ్ విజయవాడ-2


జౌలిక్స్ లోషన్
గజ్జి తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును
ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE).

నరముల బలహీనత, గుప్త రోగములకు
ఉత్తమ చికిత్స!

పెండ్లికి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి.
Dr. Z. H. ROY (Govt Regd)
Dr. K. Kesava Rao. (Govt Regd)
ఆసియా క్లినిక్
ఆర్.టి.సి. క్రాస్‌రోడ్
సంధ్య టాకీస్ ఎదుట,
హైదరాబాద్ – 500020.
కృష్ణాటాకీస్ వద్ద, కడప-1.

లైసెన్సు అవసరములేదు
దృఢమైన లోహముతో, ఆధునిక పద్ధతితో ఎగుమతి నాణ్యతగల 6 షెర్ట్సు ఆటోమేటిక్ పిస్టల్ దీనిలో వెలువడు మిమిట్లు గొల్పే మంట పిడుగుపాటు చప్పుడు కలుగును. అపాయమునుండి, దొంగలు మరియు క్రూర మృగముల బారినుంచి మిమ్ములను రక్షించును. ఒకటి వెంటనుండి ఒకటి వరుసునగా 6 షాట్లు ప్రేల్చవచ్చును.


ధర రు. 66-50 మాత్రము. లైసెన్సు మరియు 10 బుల్లెట్లు ఉచితము. అదనపు 100 బుల్లెట్లు ఖరీదు రు. 5/-. పోస్టేజి రు. 8-50 అదనము.
VENUS SALES (8),
Mahavir Gang, ALIGARH.




# సహనానికి పరీక్ష

రెండు సంవత్సరాల ఆ బాబుని తాము ఎన్నికష్టాల్లో వున్నా అపురూపంగా చూసుకుంటున్నది ఆమె, తన కున్నంతలోనే ఆ బాబు ఏడుపు వినబడగానే పరిగెత్తుకుంటూ వచ్చింది ఇవతలకు

"ఛీ! వెధవ మొహమూ, నువ్వూనూ ఎదురుగుండా ఆ గాజు గ్లాసు కనబడలేదా? కళ్లు లేవా?" గట్టిగా కేకలు వేస్తూ గాయత్రి వాడి వీపుమీద రెండు అంటించింది దాంతో వాడి ఏడుపు తారాస్థాయి నందుకుంది.

పల్లవి ఆ దృశ్యాన్ని చూడలేకపోయింది. వెంటనే ఒదినగార్ని నాలుగు దులిపేసింది.

"అదేమిటి వదినా! ఆ పసివాడిని అలా చావబాదడానికి నీకు చేతులెలా వచ్చాయి? నువ్వుమటుకు చిన్నప్పుడు ఏమీ విరగకొట్టలేదా? అయినా ఆ గ్లాసు కింద ఎవరు పెట్టమన్నారు. అలా నేలమీద గాజు గ్లాసును వుంచినవాళ్లని అనాలి" అంటూ.

తన మాటలకు ఎదురుచెప్పడం ఎరుగని గాయత్రి, పల్లవి అలా ధైర్యంగా మాట్లాడటం సహించలేక పోయింది తారాజువ్వలా పైకి లేచింది. ఆమె అరుపులు విన్న కృష్ణమోహన్, అనసూయమ్మ అక్కడకు వచ్చారు. జరిగినదాన్ని గోరంతలు కొండంతలు చేసి చెప్పింది గాయత్రి. అత్తగారు కూడా పల్లవి మీద విరుచుకుపడింది. తనని మిగిలిన వారు ఎంత నిరాదరిస్తున్నా, ఇటువంటి సమయాలలో స్త్రీ గోరంతసానుభూతిని భర్త నుంచీ ఆశించడం సహజం.

"ఆ వెధవకి బుద్ధిలేకపోతే, నీ కన్నా ఉండద్దూ. వాడూ నీలాగే నష్టజాతకుడు. ఇవాళ ఇది, రేపు మరొకటి. ఛీ! ఛీ! వెధవ కొంపలో శాంతిలేదు" అంటూ చీదరించుకున్నాడు మోహన్

పల్లవికి తన గుండెను ఎవరో శూలాలతో పొడిచినట్లనిపించింది. పెళ్లయ్యాక తను ఎన్నో అవమానాలు సహించింది. ఎన్నో కష్టాలు ఎదుర్కొంది కాని తమ వంశాంకురాన్ని అంతా ఆదరిస్తారనుకుంది తనకలలన్నీ కల్లలుగానే మిగిలిపోయాయి. ఇక తనని తాను కంట్రోల్ చేసుకోడం సాధ్యం కాలేదు ఆమెకు.

"ఏమండీ! ఇప్పుడు బాబేంచేశాడని, ఆవిడ వాడ్ని అలా కొట్టింది. అయినా నా బాబును కొట్టే హక్కు ఎవరిచ్చారు ఆవిడకు? ఇంట్లో ఏంజరిగినా అంతా నేనువచ్చిన వేళావిశేషమేనని నన్ను దుమ్మెత్తిపోశారు మీరంతా కలిసి నన్ను చిత్రవధ చేశారు, మానసికంగా - శారీరకంగా. అన్నీ నేను ఓర్పుతో భరించాను కాని అన్నెం పున్నెం ఎరుగని నా బాబుని మీ అక్కయ్య చావబాదడం నేనుసహించలేను ఈపరిస్థితుల్లో నేను మీతో సంసారం చేయలేను నేను వెళ్లిపోతున్నాను. నాకున్న డిగ్రితో నా బాబును పోషించుకుంటాను" అంటూ ఆమె కట్టుబట్టలతో బాబు నెత్తుకుని ఆ యింటినుంచీ ధైర్యంగా బయటకు వెళ్లిపోయింది.

ఆమె నిర్ణయం విని నివ్వెరపడుతూ, ఆమెను కనుచూపు మేరదాకా చూడటం వారి వంతైంది.